ఎమ్మెల్సీ కవితను కలిసిన నాయకుడు

ఎమ్మెల్సీ కవితను కలిసిన రామలింగం

మక్తల్, ఫిబ్రవరి 24: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితను సోమవారం హైదరా బాద్‌లోని నివాసగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు భార త రాష్ట్ర సమితి నాయకుడు ప్రదర్శన రామలింగం పేర్కొన్నారు. రాబోయే రోజులన్నీ భారత రా ష్ట్ర సమితి వేనని, మాజీ ఎమ్మె ల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సారథ్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి విజ యఢంకా మోగడం ఖాయమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త అధినేత చెప్పే మాటలకు కట్టుబడి పార్టీలో ముందుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.

బ్రిలియంట్ స్కూల్ మూసివేతకు ఉత్తర్వులు జారీ

ప్రొసీడింగ్‌ను ప్రిన్సిపాల్‌కు అందజేస్తున్న ఎంఈవో

మహ్మదా బాద్, ఫిబ్రవరి 24 : మండలంలోని కంచన్‌పల్లి గ్రామ శివారులో న్యూ బ్రిలియంట్ పాఠశాలను వచ్చే అకాడమీ సంవత్సరంలో (2025-2026)లో మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈవో రాజునాయక్ తెలిపారు. తెలంగాణ సమాచార హక్కుల వేదిక ఫిర్యాదు మేరకు 2024లో మండల విద్యాధికారి ఇచ్చిన నివేదిక ప్రకారం పాఠశాలలో 8వ తరగతికి అనుమతులు లేకపోవడం, హైవే రోడ్డు పక్కన ఉండడం తోపాటు స్కూల్ గ్రౌండ్ లేక పోవడం, తరగతి గదుల్లో బ్లాక్ బోర్డు నిర్వహణలేక పోవడం, విద్యార్థుల ఫీజులకు సంబంధించిన లిస్టును బోర్డుపై ప్రదర్శించక పోవడం వంటి కారణాలతో ఆర్‌జేడీ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి పాఠశాల మూసివేతకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్‌కు పాఠశాల మూసివేతకు సంబంధించిన ప్రొసిడింగ్‌ను అందజేశారు.

తెలంగాణ విభజన హామీలను

గాలికి వదిలేసిన కేంద్రం

సదస్సులో మాట్లాడుతున్న సాగర్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 24 : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ విభజన హామీలను గాలికి వదిలేసిందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ విమర్శించారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి సబ్సిడీల తగ్గింపు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. 14 రకాల సరుకులను చౌక ధరల దుకాణాల ద్వారా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రా విరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రాం, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, అంజిలయ్యగౌడ్, గోపాల్, గోవింద్‌రాజ్, దస్తప్ప పాల్గొన్నారు.

బొలేరో బోల్తా

- ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు

మద్దూర్ (కొత్తపల్లి), ఫిబ్రవరి 24 : బొలేరో బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయా లైనా ఘటన కొత్తపల్లి మండలంలో చోటు చే సుకున్నది. ఎస్సై విజయ్‌కుమార్ కథనం మేరకు సోమవారం నిజ్జింత గ్రామ సమీపంలోని లక్ష్మణ్ నాయక్ తండా వద్ద మద్దూర్ నుంచి కొత్తపల్లి వెళ్తున్న బొలేరో గూడ్స్ బండిలో సిమెంట్ బస్తాలు వేసుకొని వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడగా సిమెంట్ బస్తాలు మీద పడి రాములు(45) అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్రగాయాలైయాయి. వారిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవా బీఏట, ఫిబ్రవరి 24 : మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన అంకూరి కృష్ణయ్య(57) రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు కృష్ణయ్య ఈనెల 19వ తేదీన నవా బీఏటలో తన పని ముగించుకొని తిరిగి అమ్మాపూర్‌కు వెళ్తుండ గా ఎదురుగా ద్విచక్ర వాహనంపై వచ్చిన నవాబ్‌పేటకు చెందిన సమీర్ ఢీకొట్టాడు. దీం తో కృష్ణయ్యకు తీవ్రగాయాలు కాగా మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుమారుడు మణికంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

S.No.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	AP11AT-4888	AMAZE 1.5 VX MT I-DTEC DIESEL 5 SEATER	2013
2	AP31CE-3587	DUSTER 110PS RXZ DIESEL 5 SEATER/2013	2013
3	TS31T-3127	EICHER 11.10 FBT/2018	2018

పై వాహనము తేదీ : 25-02-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No.1-5-41, 2nd Floor, Opp: Susrutha Peoples Hospital, Newtown, Mahabubnagar - 509001. Telangana. Cell: 9908136553

VIVEKANANDA DEGREE COLLEGE
Shadnagar, Ranga Reddy-Dist, PIN: 509216.
E-mail: vivekananda.dc@gmail.com,CellNo: 7901333388.
WANTED
Applications are invited from the following posts;
Principal: P.G. Ph.D with minimum 55% of marks and 10 years of teaching Experience.
Lecturers: Commerce, Zoology, Chemistry, English, Telugu, Maths, Applied Nutrition, Computer Science.
Qualifications: PG in concerned subject with min. of 55% of marks.
Candidates may send their Bio Data to the above address or mail with Xerox copies of certificates. They will be called for an interview.
- Correspondent

PALAMOOR COLLEGE OF EDUCATION
(Approved by NCTE, AFFILIATED TO PU)
Bhoothpur (Vill & Mdl)
WANTED STAFF
Lecturers: Physical science, lecturer in Perspective in Education, Telugu, MFA
Qualifications: (PG in Respective subjects with 55% and M.Ed with 55% and NET/SET Qualified)
Note : Eligible Candidates may send their resumes with in 7 days to the College.
Sd/- Correspondent
Contact: 9985637725, 9000252516

SRI SAI TEJA COLLEGE OF EDUCATION (B.Ed)
Sankalmaddi (Vill), Moosapet (Mdl.), Mahabubnagar (Dist.)
(Approved by NCTE & Affiliated to Palamuru University)
WANTED STAFF
LECTURERS : BIO-SCIENCE, SOCIAL STUDIES, TELUGU.
QUALIFICATIONS: (PG in Respective subjects with 55% and M.Ed with 55% and NET/SET Qualified)
Note : Eligible Candidates may send their resumes with in 7 days to the College.
Sd/- Correspondent
Contact No : 9490335454, 9491388785

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 24: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. ఫిర్యాదుదారుల అర్జీలను కలెక్టర్ స్వీకరించి పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులకు నివేదించి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. అర్జీలు పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం పూర్తి అయ్యే వరకు తాగునీరు, విద్యుత్ సరఫరాపై మండలంలోని గ్రామాల వారీగా మండల ప్రత్యేకాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, గురుకుల విద్యాలయాలను తనిఖీ చేసి అత్యవసర మరమ్మతు పనులు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు మండల ప్రత్యేకాధికారులు సమర్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, స్వచ్ఛతపై సంబంధిత వార్డెన్, ప్రిన్సిపల్స్‌కు ఆదేశాలు జారీ చేసి తీసుకున్న చర్యల నివేదికలు సమర్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్ర తాప్, మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక అవగాహన పోస్టర్ విడుదల

ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం, ప్రజల్లో అవగాహన పెంచేందుకు రిజర్వు బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను సోమవారం ఆమె కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. 'పొదుపు చేసే మహిళ సాధిస్తుంది ఘనత' అనే నినాదంతో ఈ ఏడాది వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళా మండలి, మహిళా వ్యాపార వేత్తలు, సాధారణ గృహిణులు మూడు కేటగిరీలకు చెందిన మహిళలకు పొదుపు, అప్పు తీసుకుంటే రుణం ఏ సంస్థల నుంచి తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి ఇందిర, సంక్షేమ అధికారిణి జరీనాబేగం, జిల్లా మత్స్యశాఖ అధికారిణి రాధరో హిణి కలెక్టరేట్ ఏవో శంకర్, మహబూబ్‌నగర్ అర్బన్ మండల తాసీల్దార్ ఘన్సీరాం పాల్గొన్నారు.

కలెక్టర్‌తో కేంద్ర బృందం సమావేశం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 24 : కామన్ రివ్యూ కమిషన్ (సీఆర్ఎం) కేంద్ర బృందం సోమవారం కలెక్టర్ విజయేందిరబోయితో సమావేశమయ్యారు. కలెక్టర్ ఛాంబర్‌లో సీఆర్ఎం టీమ్ లీడర్, పీడ బ్ల్యూడీ రిటైర్డ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ డాక్టర్ ఎన్‌సీ పాల్, బృందం సభ్యులు జిల్లాలో రెండు రోజుల పర్యటన వివరాలు కలెక్టర్‌కు నివేదించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్వహించే, వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనులు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులు, అమలు, నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో డీఆర్‌డీవో నర్సింహులు, పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఈఈ నరేందర్ రెడ్డి హౌజింగ్ పీడీ వైద్యం భాస్కర్, అదనపు పీడీ జోజప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏఐతో మరింత ఆకర్షణగా అభ్యసన

విద్యార్థులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 24 : ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్) విద్యార్థుల అభ్యసన మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా నిర్వహించేందుకు సహకరిస్తుందని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం జిల్లాలో ఎంపిక చేయబడిన పది పాఠశాలల్లో ఏఐ ఆధారిత అభ్యసనం అందించేందుకు సోమవారం ఆయా పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ఏ ఎక్స్ఎల్ ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ సిక్తాపట్నాయక్ ల్యాబ్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఏఐతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ వారికి తగిన అభ్యాస కృత్యాలను జనరేట్ చేయడం ద్వారా విద్యార్థుల్లో అభ్యసనం పట్ల మరింత ఉత్సుకతను కలిగించేలా బోధన జరపవచ్చన్నారు. ఆర్థిక అక్షరాస్యత ఐశ్వర్యానికి బాట వేస్తుందని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఆర్‌బీఐ ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు జరుగనున్నాయి. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌బీఐ చే ప్రచురించబడిన వాల్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులు పొదుపు అలవరచుకొని సంఘాలను విస్తరించుకోవాలని కలెక్టర్ సూచించారు. వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. సోమవారం విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ప్రజలు కాల్ చేసేలా ప్రచారం నిర్వహించాలన్నారు. అంతకుముందు పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి పది ఫిర్యాదులు వచ్చాయి. కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఫిర్యాదుదారులతో అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ బేన్ షాలం, ఆర్డీవో రాంచందర్, ఏవో జయసుధ, ఎస్ఈ సంజీవ రెడ్డి డీఈలు నర్సింహులు, శ్రీనివాస్, డీఈవో గోవిందరాజులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 24 : ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని పీడీఎస్యూ నాయకులు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం విద్యాశాఖ ఏడీ అనురాధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ గల్లీగల్లీకి మోడల్ స్కూల్స్, ఈటెక్నో, ఫౌండేషన్, డీజీ, మెడిసిన్, ఐఐటీ ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలించుకొని యథేచ్ఛగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. వెంటనే విద్యాశాఖ అధికారులు, పేరెంట్స్ కమిటీలతో కలిసి ఫీజులు నిర్ణయించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారుతి, సీతారామ్, చంద్ర శేఖర్, ప్రదీప్, శివకుమార్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 24 : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్‌లు చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు, కార్పొరెట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయికుమార్ అన్నారు. పీడీఎస్యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ ఉదయభానుకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షుడు గౌస్, సహాయ కార్యదర్శి వెంకటేశ్, కోశాధికారి మహేశ్, నాయకులు సురేశ్, మహిపాల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

బాలానగర్, ఫిబ్రవరి 24 : బాలానగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన దంత వైద్య శిబిరంలో ఎస్వీఎస్ దంత వైద్య కళాశాలకు చెందిన దంత వైద్య నిపుణుడు డాక్టర్ జితేందర్ ఆధ్వర్యంలో పాఠశాలలో 210 మంది విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్, అయ్యప్పరెడ్డి, భగవంత్, రామచంద్రారెడ్డి, పీడీ కృష్ణయ్య, నర్సింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పరిసరాల్లో పారిశుధ్య పనుల పరిశీలన

అప్పన్నపల్లి బ్రిడ్జిపై పర్యటిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 24 : మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అప్పన్నపల్లి బ్రిడ్జిని సోమవారం అదనపు కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శివేంద్రప్ర తాప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్రిడ్జి పరిసరాల్లో పారిశుధ్య పనులు పరిశీలించారు. మొక్కల సంరక్షణకు, ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్-2025పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. కార్యక్రమాల్లో కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంఈలు, ఎస్ఎల్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఎంఈవో మురళీకృష్ణ

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఫిబ్రవరి 24 : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని మండల విద్యాధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. జాతీయ, తెలంగాణ జాతీయ గ్రీన్ కార్ప్స్ వారి నిర్వహణలో పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ విద్య అమలు చేయబడుచున్నది. అందులో భాగంగా చిన్నచింతకుంట మండలం లాల్‌కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌జీసీ కార్యక్రమానికి ఎన్నుకోబడిన సందర్భంగా సోమవారం పాఠశాల విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్లకార్డ్స్‌లో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం పర్యావరణ విద్యలో విద్యార్థులకు ఉపాన్యాస, చిత్ర తోన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివభక్తులకు పండ్లు, తాగునీరు పంపిణీ

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 24 : మహబూబ్‌నగర్ జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ యాదయ్య ఆధ్వర్యంలో శివభక్తులకు పండ్లు, తాగునీటి ప్యాకెట్లు, మందులు పంపిణీ చేశారు. శివరాత్రి పండుగ నేపథ్యంలో శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్తున్న శివ భక్తులకు సోమవారం వటవర్లపల్లి గ్రామం వద్ద శిబిరాన్ని ఏర్పాటు చేసి తాగునీటి ప్యాకెట్లు, పండ్లతో పాటు వైద్య సాయం నిమిత్తం మందులను పంపిణీ చేసినట్లు యాదయ్య తెలిపారు.

యోగా క్రీడాకారుడికి అభినందనలు

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 24 : ఇటీవల కేరళ రాష్ట్రం తిరునంత పురంలో జరిగిన 49వ యోగా పోటీలో జిల్లా క్రీడాకారుడు వెంకటేశ్ ఉత్తమ పత్రిభ కనబరిచాడు. ఈ సందర్భంగా సోమవారం డీవైఎస్‌వో శ్రీనివాస్, ఒలంపిక్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేశ్, యోగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్, క్రీడా సంఘాల నాయకులు, కార్యదర్శులు ఆయనను అభినందించారు.

గ్రామాల్లో కేంద్రం బృందం పర్యటన

మూసాపేట, తిమ్మాపూర్‌లో వన నర్సరీని పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

మూసాపేట, ఫిబ్రవరి 24 : మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం కామన్ రివ్యూ మిషన్ కేంద్రం బృందం సభ్యుడు డాక్టర్ పాల్ పర్యటించారు. గ్రామంలోని వన నర్సరీలను, అంగన్‌వాడీ, పాడి గేదెలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. వన నర్సరీలో మొక్కల పెంపకానికి ఎంత ఖర్చు అవుతుంది. ఎలాంటి మొక్కలు పెంచుతున్నారని ఆరా తీశారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు ఎంత మంది ఉన్నారు. వారికి ఎలాంటి డైట్ అందిస్తున్నారని తెలుసుకొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో నర్సింహులు, ఏపీడీ మంజుల, ఎంపీడీవో కృష్ణయ్య, తాసీల్దార్ రాజు, ఏపీవో పులేందర్, ఏపీఎం వెంకటచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ పనులు భేష్

భూత్పూర్, ఫిబ్రవరి 24 : తెలంగాణలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన పనులను చాలా చక్కగా సద్వినియోగం చేసుకున్నట్లు ఒడిస్సా రిటైర్డ్ ఇంజినీయర్, ఉపాధి హామీ పనుల సలహాదారుడు ఎన్‌సీ పాల్ అన్నారు. సోమవారం కేంద్ర బృందం మండలంలోని శేరిపల్లి(హెచ్) గ్రామాన్ని సందర్శించారు. ఈ గ్రామంలో ఉపాధి హామీ ద్వారా మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులను వాడుకొని గ్రామానికి అవసరమైన గ్రామ సచివాలయాన్ని నిర్మించడం చాలా మంచి పని అన్నారు. అనంతరం మహిళా సంఘాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో నర్సింహులు, ఎంపీడీవో ప్రభాకర్‌చారి, ఏపీడీ మంజుల, ఎంపీవో శ్రీదేవి, ఏఈపీఆర్ స్వామి, ఏపీవో విమల, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్ పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, ఫిబ్రవరి 24 : విద్యా బోధనలో ఏఐ (కృత్రిమ మేధ) ఒక సాంకేతిక విప్లవం అని మండల విద్యాధికారి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండంలోని కంసాన్‌పల్లి పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఏఐ ప్రతి రంగంలో కీలక నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థిని బాగా చదవడానికి, రాయడానికి వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం అన్నపూర్ణ, అశోక్, సత్యనారాయణ, సీఆర్‌పీ మహిపాల్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచొద్దు

సమస్య తెలుసుకుంటున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, ఫిబ్రవరి 24 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచరాదని ఎస్పీ యోగేశ్ గౌతమ్ పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 8 ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలన్నారు. బాధితులు అందించిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత సీఐలు, ఎస్సైలను ఆదేశించారు.

లోక్ అదాలత్‌ను

సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, ఫిబ్రవరి 24 : జిల్లాలో మార్చి 8న నిర్వహించే లోక్ అదాలతు కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ సోమవారం ప్రకటనలో తెలిపారు. మార్చి 8న జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులు లోక్ అదాలతులో తమ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లు కలిపి మొత్తం 6,500 కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని పోలీసు అధికారులకు లక్ష్యం నిర్దేశించారు. వివరాలకు 15100 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం పొందాలన్నారు.

ఏఐ పైలెట్ ప్రాజెక్టు ప్రారంభం

నారాయణ పేటరూరల్, ఫిబ్రవరి 24 : రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ ఆధారిత లెర్నింగ్ ప్రాజెక్ట్ సోమవారం మండలంలోని కొల్లంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, ఎస్ఎంవో శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయులు, సీఆర్పీ రవి ప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఊట్కూర్, ఫిబ్రవరి 24 : అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు నారాయణ సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు రావాల్సిన సిలిండర్ బిల్లులు చెల్లించాలని, ఇంటి అద్దె పెంచాలని, కేంద్రాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు.

గోశాలకు ఆవుల తరలింపు

ఆవులను గోశాలకు తరలిస్తున్న అర్చకులు, సిబ్బంది

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఫిబ్రవరి 24 : చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలోని కాంచన గుహలో కొలువైన కురుమూర్తి స్వామి ఆలయానికి వచ్చే భక్తులు స్వామివారికి కానుకల రూపంలో గోవులను సమర్పించుకుంటారు. సోమవారం ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో కార్యనిర్వహణ అధికారి ఆదేశాల మేరకు నాలుగు ఆవులను హన్వాడ మండలం చిన్నదర్పల్లి శ్రీలక్ష్మి గోశాలకు తరలించినట్లు ఆలయ సిబ